

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

గురువారం | 19 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 6


## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**హనుమకొండ, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్)లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్ ఓలు, ఏఈఆర్ ఓలతో

మిగతా 2 లో...



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది.

- పేదల మొహంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం.
- ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.
- లింగమోరిగూడెం గ్రామ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం లో ఎమ్మెల్యే నాగరాజు.

**వర్ధన్నపేట / ఐనవోలు, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి:** హన్మకొండ జిల్లా, ఐనవోలు మండలం, లింగమోరిగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ సోని – గుల్లు దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ₹5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ నివాసానికి బుధవారం రోజున కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొని గృహ ప్రవేశం చేసివారికు టుంబానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన మహమ్మద్ సోని – గుల్లుకి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని

మిగతా 2 లో...

## ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

♦ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి):** పదో తరగతి,2026 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా

మిగతా 2 లో...

## పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం

♦ వంద శాతం పురోగతే లక్ష్యం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శ్రీ నిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ పని తీరు, ఆర్థిక ప్రణాళికలు, బ్యాంకు లింకేజి రుణాల పై బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రెడిట్ ప్లాన్ మీద ప్రత్యేక

మిగతా 2 లో...

## లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

♦ ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)** లక్ష్మీనరసింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి

మిగతా 2 లో...

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి... )

సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలను సేకరించాలని, గ్రామ పాలన అధికారులు తదితరులను సహాయకులుగా నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యవేక్షకులు,ఏఈఆర్ ఓలు బూత్ స్థాయి అధికారులకు తగిన మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలియజేయడానికి ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం, 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డా. కె. నారాయణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, పరకాల, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

చర్యలు చేపట్టాలని, అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని, అదేవిధంగా20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,, త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని అంతే కాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు. మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి... )

దృష్టి పెట్టాలని, వేగవంతంగా లోన్ రికవరీ చేయాలని అధికారులను సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నెలరోజులు ఉన్నందున ఏపీఎం, సీసీ లకు ఉన్న లక్ష్యాలని చేరుకోవాలన్నారు. స్త్రీ నిధి రుణాల టార్గెట్ వంద శాతాం ప్రగతి సాధించాలని, రికవరీ చేసే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళా సంఘాల కి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం కి సంబందించిన ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. బ్యాంకు లింకేజికి సంబందించి ప్రతీ మండలం యాక్షన్ ప్లాన్ పెట్టుకొని 15 రోజుల్లో టార్గెట్ చేరుకోవాలన్నారు. బ్యాంకు లింకేజి రుణాలు ఎస్. హెచ్.జి సభ్యులకు మంజూరు చేసే విషయంలో ఎల్ డి ఎం, ఏపీడి లు సంయుక్తంగా సంబంధిత బ్యాంకు లను సందర్శించి మండలవారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం గా రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీ ఓ వసంత, ఏపిడి నూరిద్దిన్, జిల్లా సమైఖ్య అధ్యక్షులు, ఓబీ సభ్యులు, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ ప్రమీల, అసిస్టెంట్ మేనేజర్ లు, అన్ని మండలాల ఏపీఎం లు, సీసీ లు, జనగాం, స్టేషన్ ఘనపూర్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి





(మొదటి పేజీ తరువాయి... )

విగ్రహ పునః ప్రతిష్ఠఅలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు.వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు



ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు.ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

♦ అర్వయ్యపల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలం అర్వయ్యపల్లి స్టేజీ వద్ద బుధవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. జాతీయ రహదారి 365పై రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.పోలీసులు స్థానికుల కథనం ప్రకారం. శనిగరం గ్రామానికి చెందిన బసవరాజుల కుమారస్వామి (50) బుధవారం ఉదయం పని నిమిత్తం అర్వయ్యపల్లి స్టేజీ వద్దకు వచ్చారు. అక్కడ రహదారి దాటుతుండగా, మల్లంపల్లి దిశ నుంచి నర్సంపేట వైపు అతివేగంగా వెళ్తున్న లారీ ఆయనను బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కుమారస్వామి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కుమారస్వామి మృతితో శనిగరం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద విషయం తెలియగానే సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు.





## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుంది.

(మొదటి పేజీ తరువాయి... )

చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

♦ ఎంపీడీఓ సుశాంత్



**మహాముత్తారం, ఫిబ్రవరి 18. ప్రజాజ్యోతి:** రానున్న వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దటి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ సుశాంత్ అన్నారు. బుధ వారం పోలారంలో నూతనంగా నిర్మించబడుతున్న గ్రామ పంచాయితీ భవనాన్నిపరిశీలించారు. రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని పాలక వర్గానికి సూచించారు. తమ గ్రామానికి వచ్చిన ఎంపీడీఓ సుశాంత్ ను పాలక వర్గం శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ అంబాల రాజబాబు కార్యదర్శి సంపత్ వార్డు సభ్యులు ఏనుగు మౌనిక రాజేందర్ వేల్పుల రాజేశ్వరి సంతోష్ పాల్గొన్నారు.

# శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభముల దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి



**హనుమకొండ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** చారిత్రిక ప్రాధాన్యమున్న రుద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగింపు వేళ ఉదయం ప్రాతఃకాల నిత్యానికా కార్యక్రమాలు నిర్వహించి, రుద్రే శ్వరునికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు, చందన పూజ, నాగవళి ఆకులతో ఆకు పూజ, వడమాల, పుష్పమాల, జిల్లేడు పూలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. మన్యసూక్త మంత్ర పఠణంతో ఆంజనేయస్వామిని ఆరాధించి చిత్రాన్న నైవేద్యం సమర్పించారు. శివాంశ సంభూతుడైన ఆంజనేయస్వామికి ఐదు రకాల పండ్లతో నివేదన చేసి, ధూప, దీప, నైవేద్యాలతో పాటు నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వ హించారు.యాగశాలలో గణపతి, నవగ్రహ, రుద్ర జయాధి పంచసూక్తాలతో హోమం నిర్వహించి, సుగంధ పరిమళ ద్రవ్యాలు, నవధాన్యాలు సమర్పిస్తూ లోకకళ్యాణార్థం ఐదు రోజులుగా కొనసాగిన యాగాన్ని మహా పూర్ణాహుతితో సమాప్తి చేశారు. అనంతరం దాతలు, సహకరించిన భక్త బృందానికి వేదాశీర్వచనం అందించి బ్రహ్మోత్సవాలను అధికారికంగా ముగించారు.ఈ సందర్భంగా మీడియాతో ఆలయ కార్య నిర్వాహణాధికారి డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమాల విజయవంత నిర్వహణకు సహకరించిన స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రముఖ దాతలు వద్దిరాజు వెంకటేశ్వరరావు, సీతారాం రెడ్డి, కృష్ణవేణి, వేముల సత్యమూర్తి, అయినవోలు వెంకట సత్యమోహన్ తదితరులకు, పాత్రికేయులకు, పోలీస్ అధికారులు, ఆర్ & బి, విద్యుత్, మున్సిపల్, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వెంకటేశ్వర సేవా సమితి మహిళా సభ్యులు, ఎన్ఎస్ఎస్ బృందం మరియు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఐదు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతమయ్యాయని ఈవో డి. అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మాజీ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి తో కలిసి ఆత్మకూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త పెరుమాండ్ల దయాకర్ తండ్రి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందినందునతెలుసుకున్న మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ కార్యకర్తలతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్ తో పాటుగా ఆత్మకూరు పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి సుధాకర్, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, మాజీ ఉప సర్పంచ్ తనుగుల జంపయ్య, పాస్టర్ డేవిడ్ రాజ్, వార్డు నెంబర్ నత్తి రవీందర్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నత్తి ఆనందరావు, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, రేవూరి రవీందర్ రెడ్డి, కోగిల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి ):** బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1982-1983 సంవత్సరంలో తమతో పాటు చదువుకున్న ఏరుకొండ లింగమూర్తి ఇటీవల మరణించాడు. కాగా దశకర్మ సందర్భంగా క్లాస్ మెంట్ మిత్రులందరు కలిసి వారి కుటుంబానికి 32000 రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. వారు మాట్లాడుతూ.. కుటుంబానికి ప్రగాఢ సానుభూ తి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమతో పాటు చదువుకున్న తోటి మిత్రులు ఎవరు ఆపదలో ఉన్న ఆదుకుంటామని తెలిపారు.



## పాడే మోసిన సర్పంచ్ స్వాతి శ్రవణ్



**శాయంపేట ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో ముదిరాజ్ కాలనీకి చెందిన నర్ర మల్లయ్య అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగడ సానుభూతి తెలియజేసిన గ్రామ సర్పంచ్ స్వాతి శ్రావణ్ కుమార్. అదేవిధంగా స్వయంగా పాడేమోసి మృతునికి నివాళులర్పించారు. అంత్యక్రియలను దగ్గరుండి పూర్తి చేయించారు. కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్రరాజు ప్రధాన కార్యదర్శి ఉదర మహేష్ ఉపసర్పంచ్ కలువాల నరేందర్ మండల ఉపాధ్యక్షులు సౌల కిష్టయ్య ఆకుల లక్ష్మణ్ పంచగిరి సురేందర్ అడప మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## దామెరలో దొంగల బీభత్సం





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి ):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దామెర గ్రామంలో ఆవుల సంపత్ ఇంట్లో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో దొంగతనం జరిగింది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సంపత్ కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల్లోకి వెళ్ళగా తిరిగి ఇంట్లోకి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండడంతో అనుమానంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి అందులోని వస్తువులను చిందరవందరంగా ఉండడంతో పరిశీలించి చూడగా ఇంట్లో ఉన్న నగదు రెండు లక్షల రూపాయలు 8 తులాల బంగారం 40 తులాల వెండి ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఈ విషయాన్ని 100 కు డయల్ చేయడంతో సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం డాగ్ స్కాడ్ తో ఇంటి పరిసరాలను పరిశీలించడం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పులి రమేష్ తెలిపారు.

## హనుమకొండ జిల్లా పరిధిలో వివిధ సర్టిఫికెట్ల దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులకు ఆదేశించారు




**హనుమకొండ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి ):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, ఆర్ఐలు, జీపీఓలు పాల్గొన్నారు.సమావేశం ప్రారంభంలో ఈడీఎం శ్రీధర్ మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ అప్లికేషన్ పై జీపీఓలు, ఆర్ఐలకు అవగాహన కల్పించారు. అనంతరం మీసేవ పెండింగ్ దరఖాస్తులు, భూభారతి, రెవెన్యూ సదస్సులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాల అప్లికేషన్ల తాజా పెండింగ్ మరియు స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే సర్టిఫికెట్ల దరఖాస్తులను త్వరితగతిన పరి ష్కరించాలని, గడువు దాటకుండా జారీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పెండింగ్ దరఖాస్తులు తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్వో వై.వి. గణేష్‌తో పాటు తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్ధావర్లు మరియు అన్ని మండలాల గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



**శాయంపేట ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** శాయంపేట గ్రామానికి చెందిన మెరగుత్తి కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న శాయంపేట గ్రామ సర్పంచ్ చింతల ఉమా రవిపాల్ దశదిన కార్యక్రమానికి 5000 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందించి తమ ప్రగడ సానుభూతి తెలియజేసి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట 12 వార్డు సభ్యుడు దైనంపల్లి సుమన్ గట్టు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## శేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ ప్రజాప్రతినిధులు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి:** నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి రాజేందర్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు సీనియర్ న్యాయవాది, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై పరస్పరం చర్చించినట్లు సమాచారం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో అభిప్రాయ పడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11 కెవి కరెంట్ లైన్ వేస్తే నిరాహార దీక్షలు చేస్తాం



**శాయంపేట, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** మండలంలోని మాందారి పేట గ్రామంలోని జాతీయ రహదారి ప్రక్కన కొత్తగా వస్తున్న 11 కెవి కరెంటు లైన్ వేస్తే రోడ్డు ప్రక్కన నివాసం ఉంటున్న ప్రజలం ఏకమై నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇదివరకు పాత లైన్ వారికి కరెంటు షాక్ లతో ఇబ్బంది అయితే మాకు ఇబ్బంది కాదా అని విమర్శిస్తున్నారు. ఒకరికి అపాయమైనది మరొకరికి బాగుంటుందా, అని వాపోతున్నారు. రోడ్డు పక్కన ఉన్న ఇండ్ల లోకి వాహనాలు దూరినప్పుడు ఏం చేశారు. ప్రస్తుతం మీరు లైన్ వేస్తే ఆ కరెంటు స్తంభాలను వాహనాలు గుద్దితే మా పరిస్థితి ఏంటిది అని భయాందోళనలు చెందుతున్నారు. పాత లైన్ తో ఇబ్బంది పడ్డ వారి దగ్గర విద్యుత్ శాఖ అధికారులు కొంతమంది దగ్గర డబ్బులు తీసుకొని ఈ కొత్త లైన్ వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మాలాంటి పేద వాళ్లను ఇబ్బంది పెట్టడం మీకు తగదని కన్నీరు మున్నీరు పెడుతున్నారు. మాకు ఎమ్మెల్యే జాతీయ రహదారి ప్రక్కన 11 కె.వి లైన్ రాకుండా చూస్తామని ఎమ్మెల్యే చెప్పారని కాలనీవాసులు చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే చొరవ చూపి ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. స్థానిక ఎస్సై పరమేశ్వర్ సంఘటన స్థలం కి విద్యుత్ అధికారులతో వెళ్లి కాలనీవాసులను 11 కెవి వల్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కరెంటు లైన్ వేస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు.

## అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే కఠిన చర్యలు



**దామెర, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి ):** ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాని కుడా అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శంకర్ హెచ్చరించారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం తక్కళ్లప్పాడు గ్రామంలో ఏపిఓ శశికలతో కలిసి గ్రామంలోని రెండు అక్రమ వెంచర్ల లోని హద్దు రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అనుమతి లేకుండా అక్రమంగా లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సంబంధిత అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ లేఅవుట్లను గుర్తించిన వెంటనే వాటి రిజిస్ట్రేషన్లను నిలిపివేయడంతో పాటు భారీ జరిమానాలు విధించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే రోడ్లు, నిర్మాణాలు అక్రమంగా చేపడితే వాటిని కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కుడా పరిధిలో అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లలోనే పెట్టుబడులు పెట్టాలని, లేదంటే భవిష్యత్తులో రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్, నిర్మాణ అనుమతుల్లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.

## అడబిడ్డ వివాహానికి అండగా మేరుగు అశోక్

**వరంగల్ తూర్పు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 34 డివిజన్ శివనగర్ కు చెందిన దనాల స్వరూప.కి "శే"నాగరాజు దంపతుల కుమార్తె స్వాతి వివాహం ఫిబ్రవరి 21 జరుగుతుండగ.ఈ రోజు మేరుగు సుహాసిని అశోక్.గృహంలో పెళ్లి కూతురుకు నూతన వస్త్రాలు.పెట్టి ఆర్థికంగా సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో 35 పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి,గటిక రాంచందర్,రోషన్ తదితరులు పాల్గొన్నారు.



# నాగుర్లకు ఘన సన్మానం








**పరకాల ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో.. బుధవారం పరకాల పట్టణం లోని స్వర్ణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. ఇటీవలే నూతనంగా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియే షన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగుర్ల వెంకటేశ్వర్లను పుష్ప గుచ్చం అందజేసి,శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం నాగుర్ల మాట్లాడు తూ..రైతుల అభివృద్ధే ధ్యేయంగా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్లు పనిచేస్తారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు సకాలంలో అందజేస్తూ..రైతుల పంట దిగుబడికి ఎల్లవేళలా సహకరిస్తున్న డీలర్లను అభినందించారు. డీలర్లు లాభాపేక్ష లేకుండా రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ,ఎర్రం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు, జిల్లా మండల నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహం.. ఆపదలో అండగా నిలిచిన జాగృతి పూర్వ విద్యార్థుల మానవత్వం!

- **మరణించిన స్నేహితురాలి తండ్రి కుటుంబానికి బియ్యం అందజేత**



**చెన్నారావుపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** నేటి స్వార్థపూరిత సమాజంలో స్నేహం అంటే కేవలం కాలక్షేపం మాత్రమే కాదు, ఆపదలో ఆదుకునే ప్రాణవాయువు అని నిరూపించారు చెన్నారావుపేట మండలంలోని జాగృతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. చిన్ననాటి జ్ఞాపకాలను గుండెల్లో భద్రపరుచుకోవడమే కాకుండా, కష్టాల్లో ఉన్న తోటి మిత్రురాలి కుటుంబానికి బాసటగా నిలిచి తమ ఉదారతను చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. చెన్నారావుపేట గ్రామానికి చెందిన రామోజు ఉపేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన కుమార్తె శ్రీరామోజు శ్రావణి 2006-2007 విద్యాసంవత్సరంలో జాగృ తి విద్యానికేతన్‌లో పదవ తరగతి చదువుకున్నారు. తన తండ్రిని కోల్పోయి పుట్టె డు దుఃఖంలో ఉన్న శ్రావణి కుటుంబాన్ని చూసి చలించిన ఆమె చిన్ననాటి స్నేహితులు (టెన్త్ బ్యాచ్ మేట్స్),వెంటనే స్పందించారు.కేవలం పరామర్శకే పరిమితం కాకుండా, ఆ కుటుంబానికి చేతనైన సాయం అందించాలనే సంకల్పంతో తనతో చిన్నప్పటినుంచి చదువుకున్న మిత్రులంతా కలిసి ఒక సొసైటీగా ఏర్పడ్డారు. తమ వంతు సామాజిక బాధ్యతగా ఆ కుటుంబానికి సుమారు ఒక క్వింటా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బ్యాచ్ లోని ఏ మిత్రునికి ఆపద వచ్చిన మిత్రులంతా ఒక సొసైటీగా తయారై ఆదుకుంటున్నారు.స్నేహితులకు ఆపద వస్తే మేమున్నామంటూ ముందుకొస్తున్న ఈ యువత తీరు అందరినీ ఆలోచింపజేస్తోంది.చిన్ననాటి స్నేహాన్ని సేవా మార్గంలో మలిచి, తోటి మిత్రులకు అండగా నిలుస్తున్న ఈ మిత్రబృందాన్ని మండల ప్రజల ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

## ప్రజాజ్యోతి 2026 క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ






**మహాముత్తారం,ఫిబ్రవరి 18. ప్రజా జ్యోతి:** బుధవారం ప్రజాజ్యోతి 2026 క్యాలెండర్ మరియు డైరీని మండల అధికారులు నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల యొక్క పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.అన్యాయాన్ని ఎదిరిస్తూ, అవినీతి అణిచివేస్తూ, ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకు వస్తున్న ప్రజాజ్యోతికిఅభినందనలు తెలిపారు.ఆవిష్కరణ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ ఎస్ఐ మహేందర్ కుమార్ డిప్యూటీ తహశీల్దార్ సందీప్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాపు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి

- **ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపరావు, సునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి మరియు ఇతర ముఖ్య నాయకులు బుధవారం హన్మకొండలోని సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి, వారి విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వర్ధన్నపేట అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచిస్తూ తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆర్థికంగా ప్రోత్సహించడమే నాబార్డ్ ధ్యేయం

- తెలంగాణ రీజినల్ జనరల్ మేనేజర్ వేణు గోపాల్



**మహాముత్తారం,ఫిబ్రవరి 18. ప్రజాజ్యోతి**

గిరిజన ప్రాంతంలో రైతులను ఆర్థికం గా ప్రోత్సహించడమే నాబార్డు సంస్థ యొక్క ధ్యేయమని తెలంగాణ రీజినల్ నాబార్డ్ జనరల్ మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని బోర్లగూడెంలో మేడారం గిరిజన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ల సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంస్థలో రైతులు ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభం పొందాలని పిలుపునిచ్చారు. రైతులను ఆర్థికంగా నష్టపోకుండా ఈ సంస్థ ద్వారా బోర్లగూడెంలో ఫెర్టిలైజర్ షాపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, వరి కోత మిషన్, డ్రోన్ సౌకర్యం, వ్యక్తి గత రుణాలు, మామిడి మొక్కల పెంప కాలు, రైతులకు పనిముట్ల సౌకర్యం, చేపల ఉత్పత్తి కేంద్రం, కూరగాయల పండించుటకు రైతులకు ఆర్థిక సహాయం, పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయనున్నట్లు వేణుగోపాల్ వివరించారు. మేడారం గిరిజన ఎఫ్ పి ఓ దత్తత గ్రామాలలో రైతులకు 15 బోర్వెల్ వేసినట్టు లింకు పైపులు ఉచితంగా పంపిణీ చేసినట్లు, మందు బస్తాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈసంస్థ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నాబార్డ్ జనరల్ మేనేజర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మధు, షార్ప్ సీఈఓ నరసింహ చారి, ప్రోగ్రాం మేనేజర్ చారి ప్రాజెక్టు మేనేజర్ వీరన్న చారితో సీఈవో పోడం దామోదర్, షార్ప్ ఉద్యోగి మానేటి శేఖర్ పాటు డైరెక్టర్లు తోలం శ్రీనివాస్, కాక రాజేందర్, బంధం రజిత, మేకల ప్రకాష్, ముక్కోత్ కవిత, ముక్కోత్ రాజన్న, దాస్యపు లక్ష్మీనారాయణ, చీపురు పద్మ, ఎర్నేని నర్సయ్య పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు.

# ఏంపేడు గ్రామంలో ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే



**టేకుమట్ల ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):**టేకుమట్ల మండలం లోని ఎంపేడు గ్రామం నుండి వయా వావిలాల మీదుగా జమ్మికుంట వరకు నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు ప్రారంభంతో ఏంపేడు వావిలాల మరియు పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్యవంతంగా మారనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలుఅందించేందుకు కృషిచేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఈసంపల్లి హరిక, ఆర్టీసీ హుజురాబాద్ డిఎం అధికారులు ఆయా గ్రామ సర్పంచులు కూర వెంకట్ రాజిరెడ్డి, నేరెళ్ల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మాధం కొమురయ్య, తోడేటి మొగిలి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత భోజేరువు గుట్టపై బాలాజీ పూజలు

- భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం



**చెన్నారావుపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం భోజేరువు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గత 40ఏళ్లుగా అనివార్య కారణాలతో పూజలు నిలిచిపోయిన స్థానిక గుట్టపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామివారికి, గ్రామ ప్రజలందరూ ఏకమై మళ్లీ వైభవంగా పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ స్వామివారికి భక్తులు పాలాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. సుదీర్ఘ కాలం తర్వాత కొండపై గోవింద నామాలు మారుమోగడంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుక భోజేరువు గ్రామ ఐక్యతకు, భక్తి భావనకు నిదర్శనంగా నిలిచింది. పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో గ్రామస్తులు చూపిన చొరవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, కమిటీ సభ్యులు పెద్ద గొల్ల వెంకన్న, సారీ గొల్ల రమేష్, రమేష్ యాదవ్, దస్రు నాయక్, సాంబరాజు, దస్రు రమేష్, బిక్షపతి, బాలు, రమేష్, రాజు, బద్రు, ఐలయ్య, బిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

- ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు



**వాజేడు, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎనిమిది, తొమ్మిదవ తరగతులు చదివే విద్యార్థులందరికి ఆన్లైన్ లో భౌతిక శాస్త్ర విభాగంలో బుధవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ వెంకటేశ్వరరావు హాజరై ఆన్లైన్ పరీక్షలో పాటించాల్సిన నియమాలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. జిల్లాస్థాయిలో ఈనెల 23న జరిగే టాలెంట్ టెస్ట్ లో వాజేడు మండలం పేరును నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళ్లాలని, భవిష్యత్ అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉందని, నూతన ఆవిష్కరణలు సృష్టించి మానవ జీవితాలను సౌకర్యవంతం చేయాలని అన్నారు. అలాగే టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చిగురు మహేష్, జ్యోతి, లోకేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వాజేడు నాగారం, వాజేడు కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలు పేరూరు, పెద్ద గొల్లగూడెం, జడ్.పి.హెచ్.ఎస్ ధర్మవరం పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కోనాపురంలో జమ్మి మొక్కలు నాటిన యువజన నేతలు



**చెన్నారావుపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):**తెలంగాణ అపర భగీరథుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కోనాపురం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ యాదవ్ సూచనల మేరకు బుధవారం గ్రామంలోని పలు ప్రాంతాల్లో జమ్మి మొక్కలను నాటారు. తెలంగాణ అస్తిత్వానికి నిదర్శనం, విజయానికి ప్రతీకగా నిలిచే మన రాష్ట్ర వృక్షం జమ్మి మొక్కను నాటడం ద్వారా కేసీఆర్ కు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల యూత్ ఉపాధ్యక్షుడు పరికి అనిల్ యాదవ్, గ్రామ ఉపాధ్యక్షుడు అనుముల జనార్దన్ మాట్లాడుతూ..పచ్చని పర్యావరణమే కేసీఆర్ కి మనం ఇచ్చే అసలైన పుట్టినరోజు కానుక అని పేర్కొన్నారు. మన ఊరు – మన పచ్చదనం నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర చిహ్నమైన జమ్మి చెట్టును నాటడం ద్వారా మన మూలాలను గౌరవించుకున్నామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ శ్రేణులు, యువత మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఈ నెల 22న గురుకుల ప్రవేశ పరీక్ష

**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి)**



:2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి మరియు 6 నుండి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఈనెల 22న ఆదివారం నాడు జరగనున్నదని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలోని పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అపర్ణ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా 9 కేంద్రాలలో మొత్తం 3933 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షకు అప్లై చేసిన అభ్యర్థులందరూ హాల్ టికెట్ ను వెంటనే డౌన్లోడ్ చేసుకుని అందులోని విషయాలను క్షుణ్ణంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులచే ఫోటో అటెస్ట్ చేసిన హాల్ టికెట్, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన బోనఫైడ్ సర్టిఫికెట్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్ మరియు ఎగ్జామ్ పాడ్ వెంట తీసుకురావాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:**మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనమేరకుబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇంచార్జి ఇర్ప వడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. మండల నాయకుడు చిటమట రఘు, సర్పంచ్ రాందేని నర్సింహ మూర్తి రాజు. ఉప సర్పంచ్ వావిలాల నర్సింగరావు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుక్కల రామయ్య ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం, శాపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఆయిల్ల ఆశాలు, అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి దశదిన కర్మ కార్యక్రమానికి 25 కి జి ల బియ్యం ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కోమిర, రామయ్య, సూడిది, బక్కయ్య, వావిలాల ఎల్లయ్య, వావిలాల లక్ష్మయ్య, సూడిది, పెద్దసమ్మయ్య, వావిలాల సుదర్శన్, వేమునూరి చంటి, కుక్కల ప్రేమ్ జరుపుల, అమృత, గొంది గౌరమ్మ, గుండ్ల, లక్ష్మి , దొమ్మటి సమ్మక్క, మాదరి రమేష్, కర్నే బాలరాజు, కర్నాకర్, ముద్రబోయిన, రాణి, వావిలాల, రామయ్య, యాలం, నారాయణ. కుర్స. వెంకటేష్. యాలం. సారంపెల్లి సుధాకర్, ప్రశాంత్-హరిత. కుక్కల, లక్ష్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగపేట పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:**ములుగు జిల్లా మంగపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మంత్రి సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఉండే విధంగా చూడాలి



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**ఇటీవల పర్వతగిరి మండలంలోని కొంకపాక శివారులో జరిగిన స్కూల్ బస్సు మరియు ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించగా ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని వరంగల్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్ నుండి యాక్సిడెంట్ రీ సొల్యూషన్ టీం (ఎ ఆర్ టి) సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ రోడ్ సేఫ్టీ వరంగల్, బి రాజగోపాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్వతగిరి, ఉదయ్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరంగల్, బి ప్రవీణ్ ఎస్ఐ పర్వతగిరి, రత్నశేఖర్ ఆర్ అండ్ బి ఏ ఈ పాల్గొని రోడ్డుకు సంబంధించిన మరియు చేయవలసిన మార్పుల గురించి చర్చించారు. ఇందులో భాగంగా రోడ్డు ఇరువైపులా పెరిగి ఉన్న చెట్లని, కొమ్మలని తొలగించి, మూల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయికి ఉప్పరపల్లి ఖోఖో ఆణిముత్యాలు

- **నల్గొండలో జరిగే సీఎం కప్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక**




**చెన్నారావుపేట ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):**ఖోఖో క్రీడలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుపులు మెరిపించారు. వరంగల్ ఓ సిటీలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు.వర్షిత– 8వ తరగతి)లావణ్య –7వ తరగతి) అరుణ్ ప్రసాద్– 7వ తరగతి వారు ఎంపికయ్యారు. వీరు ఈనెల 20నుండి 23 వరకు నల్గొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారికి ప్రత్యేక శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను హెచ్ఎం మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించడం జరిగింది.మా పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణం.నల్గొండలో జరిగే పోటీల్లో కూడా వారు విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటి పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం

- **ఎమ్మెల్యే నాగరాజు**





**వర్ధన్నపేట ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆబర్ల కనకమ్మ – వెంకటయ్య , పుల్లా భాగ్య లక్ష్మి – సుధాకర్, మంద ఎల్లెంద్రా – భాస్కర్ ఇండ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని లియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టుకో లేని వారి కోసం ఒక కంపెనీ తో మాట్లాడను ఇండ్లు మంజూరైన ప్రతి ఒకరు ఇండ్లు కట్టుకొని సొంత ఇంటి కలను సాకా రం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచనలు చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడు తూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను

పంపిణీ చేస్తామని అన్నారు. పేదల

సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదలవారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు.అలాగేఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇం డ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వా రా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్ర జా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ పాలనలా కాంట్రాక్టర్ రాజ్యం ఇక్కడ లేదు

- **ప్రజల సంక్షేమ లక్ష్యంగా ఎమ్మెల్యే నాగరాజు పాలన**
- **నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు మరియు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ, పలు విషయాలు వెల్లడించారు. ఈ నియోజకవర్గంలో గత పాలనలా కాంట్రాక్టర్ రాజ్యం నడవడం లేదని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పనిచేస్తున్నారని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు లక్షా ఇరవై వేల మెజారిటీతో విజయం సాధించారని చెప్పారు. అడిగిన అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తూ పేదల జీవనోపాధి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌గా కాకుండా రిటైర్డ్ ఐపీఎస్ అధికారిగా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు కే ఆర్ నాగరాజు అని కొనియాడారు.మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌పై విమర్శలు చేస్తూ, గత పదేళ్లలో పేదలకు ఇళ్లూ, రేషన్ కార్డులు ఇవ్వడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దళిత బంధు వంటి పథకాల అమలులో కూడా అవకతవకలు జరిగాయని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి ఆయనను తిరస్కరించారని, పార్టీలు మారుతూ రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు రూ.200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్, మున్సిపల్ కోర్టు, సబ్ జైలు, 100 పడకల ఆసుపత్రి, క్రీడా మైదానం వంటి అభివృద్ధి పనులు తీసుకువచ్చారని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ఆయన కట్టుబాటుతో పనిచేస్తున్నారని చెప్పారు.అభివృద్ధిపై చర్చకు అంబేద్కర్ సెంటర్ వద్ద తాము సిద్ధంగా ఉన్నామని, సమయాన్ని నిర్ణయించాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు.

## సైడ్ కాలువల పై నిర్మాణాలు తొలగించాలి

- **పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి గ్రామంలో కొందరు తమ ఇళ్ల ముందు ఉన్న సైడ్ కాలువల పై సీసీ (ఫ్లాట్ ఫామ్) వేసుకున్నట్లు, సైడ్ కా లువలు దాటి నిర్మాణాలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్, పాలకవర్గం దృష్టికి వచ్చింది. దీనివల్ల వర్షపు నీరు నిల్వ ఉండి పారిశుధ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీదురు శంకర్ మాట్లాడుతూ సైడ్ కాలువల పై ఏర్పాటు చేసుకున్న ఫ్లాట్ ఫామ్ మరియు సైడ్ కాలువలు దాటి ఏదైనా నిర్మాణం చేపట్టిన వారు స్వచ్ఛందంగా తమ ఇంటి ముందు భాగంలో ఉన్న సైడ్ కాలువలను వెంటనే ఓపెన్ చేసి పునరుద్ధరించాలని, నిర్మాణాలను తొలగించాలని గ్రామ ప్రజలకు సూచించారు. లేకపోతే రెండు రోజుల తర్వాత గ్రామపంచాయతీ సిబ్బందిచే ఆ కాలువల పై వేసిన సిసిని తొలగించబడుతుందని హెచ్చరించారు. అలాగే, పూర్తిగా కాలువలు ఓపెన్ చేయలేని పరిస్థితిలో ఉన్న వారు కనీసం మూడు ఫీట్ల వెడల్పుతో నాలుగు ఫీట్ల దూరంలో ఒక ఓపెనింగ్ ఏర్పాటు చేసి లోపల శుభ్రపరిచే విధంగా అవకాశం కల్పించాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడేందుకు ప్రజలంతా సహకరించాలని గ్రామపంచాయతీ అధికారులు, సర్పంచ్ పాలకవర్గం విజ్ఞప్తి చేశారు.

## గణేష్ కుంటా తండాలో కాంగ్రెస్ భారీ విజయోత్సవ ర్యాలీ

**రాయపర్తి ఫిబ్రవరి 18ప్రజాజ్యోతి:**తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇది సాధారణ విజయం కాదు ప్రజల విశ్వాసానికి వచ్చిన గొప్ప గెలుపు ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొనీ బుధవారం గణేశ్ కుంట తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేశ్ కుంట తండా గ్రామ ఉప సర్పంచ్ మునావత్ ఈర గ్రామ వార్డ్ మెంబర్లు సుధాకర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మునావత్ శ్రీనివాస్ గ్రామ సీనియర్ నాయకులు భాస్కర్ సీతారాం రవి రమేశ్ హరల మంగు ఈర నరేశ్ దేవేందర్ వెంకన్న కార్యకర్తలు పాల్గొన్నారు కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని గ్రామ వీధులన్నీ కాంగ్రెస్ నినాదాలతో మార్మోగాయి.ఈ విజయం కోసం కృషి చేసిన ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, ప్రతి యువశక్తికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.